## మరొక్కసారి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గుండుమల తిప్పేస్వామి

– సంబరాల్లో తెలుగు తమ్ముళ్లు



**మడకశిర ఏప్రిల్ 16 సీమ వార్త** :నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం ఎన్టీఆర్ విగ్రహం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రెండవసారి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి అవకాశం కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు గుండుమల తిప్పేస్వామి అభిమానులు బానసంచాలు కాల్చి, కేక్ కట్ చేయడం జరిగింది. గుండుమల తిప్పేస్వామి కి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మరొకసారి అవకాశం కల్పించినందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు కి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కి జిల్లా ఇన్చార్జ్ మంత్రులు అనగానీ సత్యప్రసాద్ కి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకి ,తెలుగుదేశం పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండలం టిడిపి అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప గుడిబండ మండలం సింగిల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు .క్లస్టర్ ఇంచార్జ్ భీమ్ రాజు . మాజీ సర్పంచ్ నారాయణప్ప, సీనియర్ నాయకుల సన్నమరప్ప, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామప్ప ,జనసేన ఆనంద్ కృష్ణ, మండల యువత అధ్యక్షులు శంకర గౌడ్, మైనారిటీ అధ్యక్షులు నజీర్ , పిల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్, పిల్డ్ అసిస్టెంట్ ఉమేష్, పిల్డ్ అసిస్టెంట్ పవన్ , సిటీస్వామి,నాగరాజు, మలేగౌడ, రుద్రముని, ఈరన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా వృత్యంతర శిక్షణను తనిఖీ చేసిన జి సి డి ఓ.... అనిత



వృత్తి విద్యా శిక్షణలో భాగంగా సూపర్ మార్కెట్ ను పరిశీలిస్తున్న విద్యార్థులు

**గాండ్లపెంట ఏప్రిల్ 16 సీమ వార్త..**: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వృత్తి విద్య శిక్షణ చేస్తున్న విద్యార్థులను గురువారం జి సి డి ఓ అనిత మరియు నరేంద్ర తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పదవ తరగతి విద్యార్థులు తీసుకుంటున్న వృత్తి విద్యా శిక్షణలో భాగంగా ఎలక్ట్రానిక్, రిటైల్ కోర్సులకు సంబంధించిన శిక్షణను వారు పరిశీలించారు.ఉపాధ్యాయులు రజిత, కుమారి ఆధ్వర్యంలో పది రోజులపాటు విద్యార్థులకు అంతర్గత శిక్షణను నేర్పించి నేటితో విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ మాట్లాడుతూ వృత్తి విద్య శిక్షణ తీసుకున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఉంటాయని మరియు శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ కూడా అందజేస్తామని తెలియజేశారు. అనంతరం మండలంలోని సూపర్ మార్కెట్ మరియు అక్రమ షాపులలో రిటైల్ సబ్జెక్టుకు సంబంధించిన ప్రాక్టికల్ పరిజ్ఞానం విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఊరి బడి పిలుస్తుంది రా కదలిరా ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం



**మడకశిర ఏప్రిల్ 16 సీమ వార్త** : మండల ప్రాథమికోన్నత పాఠశాల తిరుమల దేవర పల్లి పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల టి.డి. పల్లి నందు గురువారం ప్రధానోపాధ్యాయులు కే. భూతన్న ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి బడి ఈడు పిల్లలను ఒకేరోజు 12 మంది విద్యార్థులను పాఠశాల యాజమాన్య కమిటీ, గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాఠశాలల్లో చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి ఎస్ హెచ్ ఎం సూర్య ప్రకాష్,సి.పి. రవీంద్ర, గవ్వల రామకృష్ణ, కరణం రఘునాథరావు, పరమేశ్వర్, సరిత, ముబీన, చైతన్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లోకేశ్వరి సీమంతం వేడుకలో పాల్గొన్న దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి



**పుట్టపర్తి ఏప్రిల్ 16 (సీమవార్త బ్యూరో) :-**

పుట్టపర్తి మున్సిపాల్టీ పెద్దకమ్మవారిపల్లి కి చెందిన సత్యనారాయణ నాయుడు (సత్తి) సతీమణి శ్రీమతి లోకేశ్వరి సీమంతం కార్యక్రమానికి పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సోదరుడు దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రవి నాయక్,మాజీ మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, మాజీ వైస్ చైర్మన్ మాతంగి తిప్పన్న, రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయి లీలా రెడ్డి, వైసిపి యువ నాయకులు సందీప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో శ్రీవల్లి అన్నదానం.

**యాడికి ఎప్రిల్ (16) సీమ వార్త...**



యాడికి మండలం, కమ్మలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో అనంతపురం టౌన్ లో నివాసం ఉంటున్న లీలా శ్రీవల్లి, అన్న గిరిధర్ మరియు తల్లిదండ్రులు ,శ్రీవల్లి పుట్టినరోజు శుభ సందర్భంగా ఆశ్రమాన్ని ప్రేమించి అందులో ఉంటున్న వృద్ధులకు, నిరాశ్రయులకు భోజనాలు సిద్ధం చేయించి, అన్నదానం చేశారు. ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్,ఆశ్రమంలోని వారు లీలా శ్రీవల్లికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామసభ యాడికి గ్రామ పంచాయతీ




**యాడికి ఏప్రిల్ (16) సీమ వార్త...**

మండల కేంద్రమైన గ్రామపంచాయతీ మీటింగ్ హాలునందు జల ధార కార్యక్రమం గ్రామసభ నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా జలవనరుల శాఖ అధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని కుంటలు,చెక్ డ్యాములు, చెరువులలో పిచ్చి మొక్కలతో నిండి ఉన్న, పూడిక తీత పనులు ఎక్కడైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మీరు ఎక్కడైనా అటువంటి అవసరం ఉన్నది అని మాకు తెలిపితే జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి పనులను తొందరగా చేపడుతామని తెలిపారు. సృష్టిలో జీవరాశు లన్నింటికీ నీరే ప్రాణధారమని అటువంటి నీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి.మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, టి.డి.పి.సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, జల వనరుల శాఖ అధికారులు, ఎం.పీ.డీ.వో.వీర రాజు,ఏ.పీ.వో. మద్దిలేటి, పంచాయతీ ఇంచార్జ్ ఈ.వో. అరుణ్ కుమార్,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.....

## ప్రథమ చికిత్స కేంద్రాలపై ఆకస్మిక దాడులు.. తాసిల్దార్ సురేష్ బాబు.



**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 16 సీమవార్త :**

పట్టణంలోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలపై తాసిల్దార్ సురేష్ బాబు, యూపీహెచ్సి వైద్యాధికారి వేదంబిక లు ఆకస్మిక దాడులను నిర్వహించారు. తనిఖీ సమయంలో పలువురు ప్రథమ చికిత్స కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు పూర్తిగా గుర్తించడం జరిగింది. ప్రథమ చికిత్స కేంద్రాలకు రోగులకు సైలెన్సు పార్టీలు ఎక్కించడము, స్టెరాయిడ్ ఇంజక్షన్ వేయడం వంటివి చేయకూడదని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వారు తెలిపారు. కేవలం రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందించి మెరుగైన వైద్యం కోసం రోగులను వెంటనే గుర్తింపు పొందిన ఆసుపత్రులకు రిఫర్ చేయాలని సూచించడం జరిగింది అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన సదరు కేంద్రాల నిర్వహకులపై వైద్యాధికారి వేదాంబికా అక్కడికక్కడే నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాడం ఆడుకుంటే సహించేది లేదని హెచ్చరించడం జరిగిందని తెలిపారు. అర్హత లేకుండా ఇన్ పేషెంట్లను చేర్చుకోవడం నిషేధిత మందులు వాడటం చట్టరీత్యా నేరమని అధికారులు స్పష్టం చేశారు. తనిఖీ కార్యక్రమములో రెవెన్యూ పోలీస్, వైద్య శాఖ సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్ రవీంద్ర, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశా కార్యకర్త లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన శ్రీ సత్యసాయి ఆణిముత్యాలు.





**పెనుకొండ ఏప్రిల్ 16 సీమవార్త.**



ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో పట్టణంలోని శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ లో అనీష్ అంజుమ్ 1000 మార్కులకు గాను 973 మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సర బైపీసీలో హర్షిత 455 మార్కులకు గాను 451మార్కులు సాధించి నియోజక వర్గ టాపర్లుగా నిలిచారు. టాపర్లుగా నిలిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ షామీర్ భాష ,ఏవో కేశవయ్యలు హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన కళాశాల విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి..యూటీఎఫ్

**గాండ్లపెంట, ఏప్రిల్ 16 సీమవార్త...**



సమావేశంలో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయులు.

మండలంలో మహిళా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తాహిర్ వలి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక మోడల్ ప్రైమరీ పాఠశాల నందు మహిళా ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు స్థానిక మోడల్ ప్రైమరీ పాఠశాల నందు సమావేశం నిర్వహించారు. అనంతరం ఇక్కడమహిళా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి రాతపూర్వకంగా రాసి ఇచ్చినట్లు యూటిఎఫ్ నాయకులు తాహిర్ వలి తెలిపారు. అనంతరం మహిళల సమస్యలపై రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్తున్నట్లు యూటీఎఫ్ నాయకులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం మహిళా ఉపాధ్యాయులు పాఠశాలలో పనిచేస్తున్నారని వారికి చాలా పాఠశాలలో స్టాఫ్ రూమ్.టాయిలెట్లు వంటి సౌకర్యాలు లేవని తెలిపారు .అదేవిధంగా మహిళా ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం రక్షణ చేపట్టాలని మరియు మహిళా ఉపాధ్యాయుల భద్రత నిమిత్తం ఒక ప్రొడక్షన్ సెల్ జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయాలని అదేవిధంగా జిల్లా స్థాయిలో ఉచిత న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి తెలియ చేస్తామన్నారు.ఈ సమావేశంలో పలువురు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడిలో చేరదాశీ - బాగు పడదాశీ -బడికి రా నేస్తం

తనకల్లు లో ఉపాధ్యాయుల ప్రచారం....

**తనకల్లు, ఏప్రిల్ 16 సీమవార్త న్యూస్..**



తనకల్లు మండల పరిధిలోని స్థానిక మండలంలో 2026- 2027 విద్య సంవత్సరంకు పాఠశాల విద్యార్థుల ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు అనగా 16/4/ 2026(గురువారం )న బడిలో చేరదాశీ బాగు పడదాశీ బడికి రా నేస్తం అంటూ మోడల్ ప్రైమరీ స్కూల్ తనకల్లు ప్రధానోపాధ్యాయులు పి మహబూబ్ షరీఫ్.ఉపాధ్యాయులు పి జమీలా. పి వెంకట నారాయణ. సి విజయ లక్ష్మీ.కే.పార్వతి లు తనకల్లు అంగన్వాడీ కేంద్రాలు -1,2,3,లు తిరిగి బడికి రా నేస్తం అంటూ వీధి వీధి... వాడ వాడ .... ఇంటింటా ప్రతిధ్వనించేలా ప్రతి విద్యార్థి తల్లి తండ్రులను అభ్యర్థిస్తూ బడి ఈడు గల బాలబాలికలందరిని ప్రభుత్వ బడిలోనే చేర్చి, ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారం చేస్తూ బడిలో చేరదాశీ బాగు పడదాశీ బడికి రా నేస్తం కార్యక్రమాన్నినిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలు ఇంగ్లీష్ మీడియంలో బోధన.ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు. డిజిటల్ అనుసంధానం, నైపుణ్యం గల ఉపాధ్యాయులు, విద్యార్థి సంక్షేమం, తల్లికి వందనం.విద్యార్థి మిత్ర,మధ్యాహ్నం భోజనం ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ, విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు. మంచి నీటి సౌకర్యం. వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ . అక్షర దీపం - అభివృద్ధికి రూపం. మన పిల్లల పునాది - మన రాష్ట్ర పురోగతి అని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియ చేయడం జరిగింది

## అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. - ఫైర్ ఆఫీసర్ నరసింహులు.

**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 16 సీమవార్త :**



అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ ఆఫీసర్ నర్సింలు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా అగ్నిమాపక వారోత్సవాల్లో మూడవరోజు మండల పరిధిలోని గొట్లూరు గ్రామం శివయ్య కాంప్లెక్స్ చేనేత కార్మికుల ఇళ్లల్లో జరిగే వివిధ రకాల అగ్రి ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలిపారు. గ్యాస్ సిలిండర్లు లీక్ అయినప్పుడు ఫైర్ అయినప్పుడు జరిగే ఆయిల్ ఫైల్స్ ఎలక్ట్రికల్ ఫైర్లపైన అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ డ్రిల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం కరపత్రాల ద్వారా కూడా అవగాహన కల్పించామన్నారు. తదుపరి అగ్ని ప్రమాదాల యొక్క ప్రాముఖ్యత గూర్చి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి సేవలు అమోఘం.

– టీటీడీ ధర్మాచార్యులు నక్కల వెంకటేష్.



**ధర్మవరం ఏప్రియల్ 16, సీమ వార్త :**

తిరుమల తిరుపతి సేవలు అమోఘమని, ఆధ్యాత్మిక అంశాలలో దేశవ్యాప్తంగా ఎంతో మంచి గుర్తింపు పొందిందని టీటీడీ ధర్మాచార్యులు నక్కల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక ఆధ్యాత్మిక ఉపన్యాసాలతో పాటు హరికథలు భజనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేవాలయాలకు సబ్సిడీ రేటు పై మైక్ సేట్లు, ఊరేగింపు గొడుగులు, రాతి విగ్రహాలు, పంచలోహ విగ్రహాలు కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాడిమర్రి మండలంలో చిన్న కొండయ్య పల్లి గ్రామంలో శ్రీ కోరమీశాల పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిటిడి పర్యవేక్షకులు మోహన్, పెద్దకోట్ల సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి వెంకటరమణప్ప, మహిళా పోలీస్ విభాగం మీనా, డి ఈ వరలక్ష్మి, మత్స్యశాఖ అధికారి ఏఎన్ఎం రమాదేవి, వెల్ఫేర్ ఆఫీసర్ పెద్దయ్య పాల్గొన్నారు.

